మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



సాహో స్వప్నిల్

పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో కాంస్యం

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మూడో పతకం › 11

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 2.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 58 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

శుక్రవారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పగలు 3-27 వరకు. నక్షత్రం: ఆరుద్ర ఉదయం 10-59 వరకు, తదుపరి పునర్వసు. వర్జ్యం: రాత్రి 11-29 నుంచి రాత్రి 1-09 వరకు. రాహుకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: లేదు. ఆశ్లేష కార్తె రాత్రి 10-16 గంటలకు. మాస శివరాత్రి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



గురువారం ఎస్సీ వర్గీకరణపై తీర్పు వెలువరిస్తున్న సుప్రీం కోర్టు ధర్మాసనం సభ్యులు వరుసగా జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ బీఆర్ గవాయ్, సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా

# ఎస్సీ వర్గీకరణకు సుప్రీం పచ్చజెండా

## ఉప కులాల జయకేతనం

### అత్యున్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు

- ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు ఉన్నది
- ఎస్సీల్లో మరింత వెనుకబడిన వారికి ప్రత్యేక కోటా రాజ్యాంగబద్ధమే
- 6:1 మెజార్టీతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు
- వర్గీకరణ ఆర్టికల్ 14, 341(2) ఉల్లంఘన కాబోదు: సీజేఐ చంద్రచూడ్
- ధర్మాసనంలోని ఆరుగురు సభ్యుల తీర్పుతో విభేదించిన జస్టిస్ బేలా త్రివేది
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్.. అభిప్రాయపడిన జస్టిస్ గవాయ్
- 2004 నాటి ఐదుగురు సభ్యుల తీర్పును పక్కనబెట్టిన తాజా ధర్మాసనం
- తదుపరి మార్గదర్శకాలను అనుసరించాలని ప్రభుత్వాలకు న్యాయస్థానం సూచన
- 565 పేజీల సుప్రీం తీర్పుతో మూడు దశాబ్దాల పోరాటానికి ఒనగూరిన విజయం




న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. వర్గీకరణ జరిపి షెడ్యూల్డ్ కులాల్లో సామాజికంగా, ఆర్థికంగా మరింత వెనుకబడి ఉన్న కులాలకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన అధికారం ఉందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఈ మేరకు గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 6:1 మెజార్టీతో తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని అధికరణ 341 ప్రకారం ఎస్సీలు సజాతీయులు కాబట్టి వర్గీకరణ చేయడానికి వీలు లేదంటూ 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం' కేసులో 2004లో › 6వ పేజీలో

- సుప్రీం తీర్పు మాదిగల పోరాటానికి దక్కిన విజయం వర్గీకరణ కోసం చిత్తశుద్ధితో బీఆర్ఎస్ కృషి: కేటీఆర్
- పోరాట అమరుల కుటుంబాలను ఆదుకున్నది బీఆర్ఎస్సే కేసీఆర్ కృషి వల్లే తెలంగాణ అసెంబ్లీ తీర్మానం: హరీశ్
- 30 ఏండ్ల పోరాట ఫలం.. చివరకు ధర్మమే గెలిచింది అమరులైన బిడ్డలకు ఈ గెలుపు అంకితం: మందకృష్ణ
- త్యాగాల ఫలితమే సుప్రీం తీర్పు: వంగపల్లి శ్రీనివాస్
- దళితలందరికీ ఇది పండుగ రోజు: ఎర్రోళ్ల శ్రీనివాస్
- చరిత్రాత్మక తీర్పుతో వెనుకబడిన కులాలకు న్యాయం వర్గీకరణ ఉద్యమకారులకు అభినందన: ఆర్ఎస్ ప్రవీణ్

**ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్గీకరణ తీర్పు వర్తించేలా ఆర్డినెన్స్ తెస్తాం: సీఎం రేవంత్**



2016లో ప్రధానిని కలిసి ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తున్న అప్పటి సీఎం కేసీఆర్

## వర్గీకరణకు కేసీఆర్ బాసట

- పోరాటానికి ఆది నుంచీ బీఆర్ఎస్ అండ › 6
- రాష్ట్ర ఏర్పాటు వెంటనే అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం
- ఎస్సీ వర్గీకరణ కోరుతూ ప్రధానికి కేసీఆర్ వినతి

